# మన్ననీవేళ

## టి.యస్.జగన్మోహన్

"బామ్మా కథ చెప్పవూ?" గారంగా అడుగుతూ నాయనమ్మ కామేశ్వరమ్మగారి దరి చేర్రాడు బాబి.

"మా నాయనే, రా రా! మా బంగారు కొండ అడిగితే చెప్పనా? తప్పకుండా చెబుతాను. అనగా అనగా ఒక ఊళ్ళో నాలాంటిదే ఓ ముసలి బామ్మ ఉంది..." ఆవిడ నవ్వును అణుచుకుంటూ చెవుతున్నా, మనవడికి ఆ కథేమిటో దాదాపు అర్థమైపోయింది.

"ఆ ముసలమ్మ కో పెద్ద పెరడుంది. ఆ పెరటినిండా బోలెడన్ని పాదులూ, రకరకాల పూల మొక్కలూ ఉన్నాయి. మరి, మొక్కలుంటే నీళ్ళు పొయ్యొద్దూ? అందుకని ఆ పెరట్లో ఓ నుయ్యి కూడా ఆ మళ్ళు త్రవ్వించింది. ఆ నూతిమీద..." అంటూ కథ చెవుతుంటే, బాబిగాడు ఒక్క ఉదుట్న లేచిపోయి, ఏడుపు గొంతుతో "ఎప్పుడూ ఆ నూది కథే చెబుతావ్! నాకేం వద్దు నీ కథ! నీ దోస్తు కటీఫ్!" అన్నాడు కోపంగా. ఆవిడ ఫక్కుమన్నారు.

అక్కడే కూర్చున్న ఆవిడ కూతురు నీరజ "అయితే మరి నీకెలాంటి కథలు కావాలిరా బాబీ?" అంది మేనల్లుడితో ముద్దుగా. "నాకు దెయ్యం కథలు, మరేమో, చందమామలో ఉంటాయే తోకదెయ్యాలు, అలాంటి తోకదెయ్యాల కథలు కావాలి" అన్నాడు ఉత్సాహంగా.

"సర్లే! అలాగే చెపుతాను! మరే, ఆ ముసలమ్మెంతో కష్టపడి పెంచిన పువ్వుల మొక్కలన్నీ ఒక్కసారిగా తోకదెయ్యాలైపోయాయి. పాపం! ముసలమ్మ..." అని బాబిగాడి కోసం ప్రత్యేకంగా కథ అల్లి చెప్పసాగింది నీరజ. వింటూన్న కామేశ్వరమ్మగారి కా కథ వింటే కోపమొచ్చింది "నువ్వే దెయ్యాల కథలతో వాణ్ణి చెడగొడుతున్నావ్! ఏ దేముళ్ళ కథలో, నీతి కథలో చెప్పకుండా అవేం దిక్కు మాలిన కథలే!" అన్నారు చిరాగ్గా. నీరజ నవ్వే సింది.

అంతవరకూ మౌనంగా ఈ ఫార్సంతా చూస్తున్న నారాయణరావుగారు " అన్యాయం నీరజా, ముసలమ్మ మొక్కలు తోకదెయ్యాలైపోడం!" అన్నారు మందహాసంతో.

"అదంతే నాన్నా! రసపట్టులో తర్కం కూడదు! పైగా కథకి కాళ్ళూ, చేతులూ ఉండవు" అంటూ మళ్ళీ కథలో పడింది నీరజ. బాబి "ఊఁ" కొట్టసాగేడు.

'కథకి కాళ్ళూ, చేతులూ ఉండవు. కానీ, యథార్థానికి ఉంటే...?' ఆలోచనలో పడ్డారు ఆయన.

*  *  *

నారాయణరావుగారు ఓ ప్రభుత్వ కార్యాలయంలో గుమాస్తా. ఆయనకి తొమ్మిదో ఏట ఆరేళ్ళ కామేశ్వరితో వివాహమైంది. ఆ దంపతులకి ఓ కొడుకు, కూతురు. కొడుకుని డాక్టర్ని చేశారు- అతను ప్రేమించిన అమ్మాయినే ఇచ్చి పెళ్ళి చేశారు. పాతబస్తీలో ప్రాక్టీసు పెట్టాడు సుధీర్. పెళ్ళైన మరుసటేడు బాబిగాడు పుట్టాడు.

ఓ రోజు క్లినిక్ నుంచి వస్తున్న సుధీర్ మతకలహాలు రేగడంతో కత్తిపోట్లకు గురై అక్కడికక్కడే మరణించాడు. ఆ షాక్‌ని తట్టుకోలేని కమల హార్ట్ ఎటాక్‌కి లోనై ఆ మర్నాడే భర్త సుధీర్‌ని చేరుకుంది. బాబిగాణ్ణి పెంచే బాధ్యతను నాయనమ్మే తీసుకోడం జరిగింది. ఇదీ క్లుప్తంగా ఆ ఇంటి కథ.

*  *  *

సుధీర్ ఎమ్.బి.బి.ఎస్. కోసం విశాలమైన పెరడున్న సొంత ఇంటిని అమ్మేయవలసి వచ్చింది. అమ్మేయక తప్పుతుందా? తెచ్చినవి కాబూలీ అప్పులు!

చేతులు కాయలు కాచేలా గొప్పులు త్రవ్వి, భుజాలు నొప్పి పెట్టేలా బిందెలు బిందెలు నీళ్ళు తెచ్చిపోయడంతో కొబ్బరి, బత్తాయి వంటి చెట్లన్నీ కాయలతో నిండుగా ఉన్నాయి. గులాబి, చేమంతి వంటి పూలమొక్కలు అరచేయంత పూలు పూస్తున్నాయి. సరిగ్గా ఫలితాన్ని అనుభవించే సమయానికి...

ఆఖరిసారిగా ఇంటినీ, పెరటినీ చూస్తున్న కామేశ్వరమ్మగారి కళ్ళల్లో నీళ్ళు నిండాయి. కొంగుతో కళ్ళు తుడుచుకుంటూన్న భార్యని చూసి "ఏమిటి నీ పిచ్చికాముడూ? మనకి ప్రాప్తం లేదంతే! వాళ్ళేమనుకుంటారు, ఇంటిని వాళ్ళకి అమ్మడానికి ఏడుస్తున్నామనుకోరా? ముందు కళ్ళు తుడుచుకో. మనమేమీ డబ్బు పెంటమీద పడేయలేదు. కొడుకుని డాక్టర్‌ని చేశాము. బాకీలు పోగా మిగిలిన డబ్బు వాడు క్లినిక్ పెట్టడానికి ఎలాగూ కావాలి. మన కొడుకే మనకి గొప్ప ఆస్తి. వాడి ప్రాక్టీసు బాగా పుంజుకోవాలే గాని, వాడీపాటి పెరడున్న ఇల్లు కొనలేకపోతాడా?" అంటూ ... మన్నితంగా మందలిస్తూ ఓదార్చారు ఆయన.

ఇల్లూ దక్కలేదు కొడుకూ దక్క లేదు. ఆ బాధాకరమైన స్మృతులు మనసులో మె...దలగానే దీర్ఘంగా నిట్టూర్చారు నారాయణ...వుగారు. మనవడి పుస్తకాలకు అట్టలు ...వేస్తున్న భార్యతో-"కాముడూ! ఎద్దు ఎపుడూ ...కవైపే పడుకోదంటారు. మనకీ మంచి రోజులు ర...కపోవు. బి.ఎ. అయిపోగానే నీరజ కేదైనా ...మంచి సంబంధం చూసి పెళ్ళి చేశామంటే ...మనకి నిశ్చింత. బాబిగాణ్ణి పెట్టుకొని కృష్ణా, ...రామా అనుకుంటూ హాయిగా ఎక్కడైనా బ్రతికేయొ...చ్చు. ఎక్కడైనా ఊరికి దూరంగా కాస్త జాగా కొనుక్...ని మొక్కా, మోడూ వేసుకుందాం! మేడలూ, మిద్దె...లూ కట్టుకొనే స్తోమత మనకి లేదు. ఓ చి...న్న కుటీరంలా వేసుకుందాం. కాశీ నుంచి ...ఓ శివలింగం తెచ్చి తోటలో ఓ మూ... ప్రతిష్ఠించుకుందాం. దేముడి పూజకు కావలసిన పూల మొక్కలూ, పళ్ళ మొక్కలూ మనం మన తోటలోనే పెంచుకొందాం. తోటలో పని చేయడం వల్ల వృద్ధాప్యంలో మనకు తగిన వ్యాయామమూ అవుతుంది, మొక్కలు చిగిర్చినప్పుడూ, మొగ్గే సినప్పుడూ, పిందెలేసినప్పుడూ మనసుకు చెప్పలేని ఆనందం కూడా కలుగుతుంది..." ఆయనింకా చెపుతూనే ఉన్నారు.

చేస్తున్న పనిని ఆపి, ఆయన మాటలకు మధ్యలో బ్రేకువేస్తూ "ఎందుకి వన్నీ చెపుతున్నారు? అబ్బాయి జ్ఞాపకం వచ్చాడా?" అన్నారావిడ. ఆవిడ మొహం దిగులుగా వాలిపోవడ మాయన కంట పడింది. వెంటనే తను చేసిన తప్పు గుర్తొచ్చి "అబ్బే, లేదు లేదు- ఎందుకో నీకు చెప్పాలనిపించి చెప్పాను. అంతే!" అన్నారు మొహాన నవ్వును పులుముకుంటూ. ఆవిడ నమ్మేరో, లేదో ఆ దేముడికే తెలియాలి. కొన్ని క్షణాలు ఆయన మొహంలోకే చూస్తూ మళ్ళీ అట్టలేసే పనిలో పడ్డారు. ఆయ నక్కడి నుంచి లేచి వరండాలోకి వచ్చేశారు.

*  *  *

ఆస్ స్టెయిర్స్ మీద నారాయణరావుగారు కాపురం ఉంటున్నారు. ఇంటి ఓనరు రాజమ్మ కిందుంటుంది. ఓ రోజు మధ్యాహ్నం పూట పిచ్చాపాటీ మాట్లాడే సమయాన...

"నాకు మెంతికూర కందిపప్పు మహా ప్రాణం.




రెండ్రోజులకోసారైనా చేసుకుంటేగాని మనసొప్పదు. నన్ను ఎవరు తిట్టినా అది మాత్రం మానను. ఈ కూరల దుకాణపు పీనుగకేం రోగం పట్టుకుందో రోజురోజుకీ మెంతికూరల కట్టలు తగ్గించేస్తున్నాడు. ఇంతకు మునుపు పావలాకి పదికట్ట లిచ్చేవాడు. ఇప్పుడు ఆరు కట్టలివ్వడా!ఇక్కూడా తెగగొణిగి చస్తున్నాడు. జిహ్వా చాపల్యం కట్టుకోలేకగాని లేకపోతే ఏనాడో కొనడం మానేసేదాన్ని" అంది రాజమ్మ, మెంతికూరల కట్టల సంఖ్య నానాటికీ తగ్గిపోతూ ండడంతో తెగ ఆవేదన చెందుతూ.

ఇంటికొచ్చిన కామేశ్వరమ్మ "మెంతికూరే భాగ్యమా?" అంది నీరజతో, జరిగిన సంభాషణ చెపుతూ. అలా అనే °స ఊరుకోలేదు. వీధి చివర

మట్టి ఉబ్బ ఉంటే స్వయంగా త్రవ్వి, ఇనపబకెట్టుతో నాలుగైదు బకెట్ల మట్టి తెచ్చి, డాబా మీద కాస్త ఖాళీ ఉంటే అక్కడ పో°స ఓ °ఎడ్‌బెడ్ తయారు చేశారు. దాని మీద ధనియాలు, మెంతులు జల్లి నీళ్ళుపోశారు.

కొన్ని రోజులు గడిచే సరికి పెద్ద పెద్ద ఆకులతో కొత్తిమీర, మెంతికూర నవనవలాడుతూ త్తుగా మొలిచాయి. రాజమ్మ డాబా మీద కొచ్చి త్తిమీర, మెంతికూర హాయిగా కోసేసుకొని ర్మిషన్ లేకుండానే! ఇంటిదానికి పర్మిషన్ గాలా? కొత్తిమీర పచ్చడి, మెంతికూర పప్పు చేసుకొని సుష్టుగా తింది.

'నీసం ఓ మాటైనా చెప్పకుండా మొత్తం క్షవరం °సనందుకు ఆవిడ ఫీలయ్యారు. 'నాపిచ్చిగాని నన్నడగాలా? అంతా తన రాజ్యమే కదా!' అనుకొని తనను తాను ఓదార్చుకున్నారు. పాపం! కో°స రాజమ్మ కివ్వాలనే ఆవిడ మనసులో ఉద్దేశం కానీ, అంతదాకా ఆగితే రాజమ్మవుతుందా?

ఇంకా తూరుపు తెలవారలేదు. రాజమ్మ లేచి "ఓ కామేశ్వరమ్మా! రోజూ నీళ్ళు పోస్తూవుంటే ఛత్తు (స్లేబ్) నాని ఎప్పుడో నా నెత్తిన కూలిచస్తుంది. అస్సలు నేను చావాలనే ఎత్తే సే నువ్విలాటి పనులు చేస్తూ ఉండొచ్చు. నేనా మాత్రం తెలుసుకోలేననుకోకు!" అంటూ చెరిగి పోసే°సింది ఆవిడను, తిన్న మెంతికూర కందిపప్పు, కొత్తిమీర పచ్చడి అరిగిపోయేదాకా. నిర్ఘాంతపోయేరు కామేశ్వరమ్మగారు ఆధోరణికి.

గారిలాంటి చేతి చలవ ఉన్న మనిషి మొక్కలే వేయాలిగాని, అవి పూయకా, కాయకా మానుతాయా? కనుక అవి ఎంత బాగా పెరిగాయో చెప్పటం అనవసరం.

ఆ రోజు వరలక్ష్మీ వ్రతం కావడం వల్ల పూజా, పునస్కారాలవీ ముగించి, తొమ్మిది రకాల పిండి వంటలు కష్టపడి వండి, నారాయణరావుగారిని ఆఫీసుకి పంపి తల్లీ కూతుళ్ళు ఆలస్యంగా భోంచేశారు. నీరజ ఎవరో ఫ్రెండ్ ఇంటికి వెళ్ళింది. ఆవిడ గేటు వేసొచ్చి వెనుక గదిలో కూటికునుకు తీశారు.

రెండిళ్ళ అవతలనున్న పార్థసారథి ఆవులు ఒక్క తోపుతో గేటు తలుపులు తీసుకొని, ఇంట్లోకి జొరబడి, కామేశ్వరమ్మగారు ప్రాణప్రదంగా పెంచుకొచ్చిన, పిందలేసిన కూరగాయల మొక్కలనూ, కొత్తగా మొగ్గ తొడిగిన పూల మొక్కలనూ తినేయసాగాయి. ఆ చప్పుడికి తెలివొచ్చిన కామేశ్వరమ్మగారు లేచి ఆదరాబాదరా బయటికొచ్చారు. ఏం లాభం? అప్పటికే అన్నీ తినేసి, తొక్కి తొక్కి నాశనం చేసి, వచ్చుగానున్న పెరడంతా స్మశానంగా మార్చేశాయి అవి. ఆవిడ కొన్ని క్షణా లలా నిశ్చేష్టురాలై ఉండిపోయారు. ఆ తరువాత ఒంటి మీదికి తెలివి తెచ్చుకొని భయపడుతూ భయపడుతూనే అది పోట్లగొడ్డు గనక ఓ కర్ర అందుకొని దాన్ని బయటకు గెంటేరు. తన శ్రమంతా ఈనగాచి నక్కల పాలు చేసినట్లయినందుకు ఆవిడకు కళ్ళనీళ్ళ పర్యంతమైంది. ఇంతలో నీరజ వచ్చింది. పెరటినీ, తల్లినీ మార్చి మార్చి చూసింది. కోపం కట్టలు తెంచుకుంది. గొడ్ల మీద కాదు, గంగి గోవులాంటి తల్లిమీద!

"నీ కెన్నిసార్లు చెప్పినా నీ పిచ్చి వదులుకోవమ్మా! అందుకే నాకు నువ్వంటే చిరాకువేస్తుంది. నిన్నసలు మొక్కలెవరెయ్యమన్నారు? ఎన్ని అనుభవాలు జరిగినా బుద్ధి రాకపోతే ఎలా? అందరిలా నాకు మొక్కల పెంపకం అచ్చిరాదనుకొని సరిపెట్టేసుకోరాదా? చేతులు పుళ్ళు పడేలా చాకిరీ చేసి, పడ్డ శ్రమంతా కళ్ళముందే బుగ్గిలో కలుస్తూంటే నువ్వేడవడం, నిన్ను చూసి మేమేడవడం-ఛ!ఛ! ఇది రొటీనైపోయింది. నీ చాదస్తంతో ఎందుకు మమ్మల్నిలా చంపుతావ్?" కూతురు తన మీద ఒంటికాలిపై లేచేసరికి కామేశ్వరమ్మగారికి కాస్సేపటి దాకా బుర్ర పనిచేయలేదు.

క్షణం ఆగి "నీకు మతి పోయిందేమిటే నీరజా! నేనేం తప్పు చేశానని నా మీ దలా ఎగురుతున్నావ్? చేతనైతే వెళ్ళి ఆ పార్థసారథిగాణ్ణి నాలుగు దులిపేసి రా!" అని కొన్ని క్షణాలు మౌనం వహించేరు. "నిజమే! మొక్కల పెంపకం నాకు అచ్చిరాలేదు. వట్టి మొక్కలే కాదు, పిల్లల పెంపకం కూడా! లేకపోతే, చేతికందిన వాడు మట్టిలో కలిసిపోవడం, ఎదిగి తల్లిని అర్థం చేసుకోవలసిన నువ్వే నా మీదికి దండెత్తడం- ఇవన్నీ జరిగేవా?" అంటూ భోరుమన్నారు.

"అది కాదమ్మా! నువ్విలా ప్రతిసారీ బాధపడుతుంటే మాకెంత రంపుపుకోతో ఆలోచించు. ఆ పార్థసారథి ఎంత బ్లడీ రోగో మనకు తెలియనిదా? పెళ్ళాం పిల్లలకే తిండి పెట్టడు. పిల్లలు చెత్తకుండీలలో అరటిపండు తొక్కలు గీరుకుంటూ తిరుగుతారు. ఆవిడ వాళ్ళింటా, వీళ్ళింటా పనీ పాటా చేసి కడుపు నింపుకుంటూంటుంది. అలాంటి ఇడియట్ ఆవులకి కడుపు నిండా గడ్డి పెడతాడా? ఊరి మీద కిలాగే తోలేస్తాడు. అందుకే నిన్ను అనవలసి వచ్చింది. నువ్వెంత బాధపడుతున్నావో నాకు... "నీరజ మాట పూర్తికాకమునుపే ఆవిడ అక్కణ్ణుంచి లేచి వెళ్ళిపోయారు.

ఇంటికొచ్చిన తండ్రితో జరిగిందంతా చెప్పి "మధ్యాహ్నం నుంచీ నాతో మాట్లాడ్డం మానేసింది. అయినా నిన్ననాలి నాన్నా! అమ్మ పిచ్చిని అదుపుపెట్టక ఎంకరేజ్ చేసి చెడగొడుతున్నావ్! తన కీ మధ్య బి.పి. బాగా పెరిగి పోతోంది. ఇలాంటి వాటివల్ల. నీకది తెలుసా?" అంది చిరుకోపంతో. ఆయన కెందుకో కాస్త బాధ అనిపించింది. అయినా లేని ఓపిక తెచ్చుకొని ఆమె ఎదురుగా కూర్చుంటూ "మీ

మినీ కథ

## తారుమారు

"హల్లో! హల్లో!"

"ఏమండోయ్ మీరా?"

"అబ్బ! మీరు ఈ ట్రెయినుకేనా?"

"కూలీ కావాలా సార్?"

"టీ... కాఫీ సార్!"

ఇలాటి అరుపులతో గందరగోళంగా ఉంది ఫ్లాట్‌ఫారం. ఇంకా రైలు రాలేదు కాబట్టి కొంచెం ఫరవాలేదు.

అది మార్చి నెలాఖరేమో, ఎండ దంచిపారేస్తూంది. ఎవరికి వారే నీడలో రక్షణ పొందాలని ప్రయత్నిస్తున్నారు.

అప్పుడే రిక్షా దిగి వచ్చారు అనంత్, సదాశివలు.

"ఇంకా అరగంట టైమ్ ఉంది" అన్నాడు అనంత్.

"దేనికి?" ఏదో పరధ్యానంలో అన్నాడు సదాశివ.

"దేని కేమిటోయ్? నీ బొంద—'ట్రెయిను' రావటానికి."

ఇద్దరూ వెళ్ళి ఓ బెంచీమీద కూర్చుని పిచ్చాపాటీలో పడ్డారు.

ఆ ఇద్దరూ పదిహేడేళ్ళ యువకులు. ఇంటర్ పరీక్షలు రాసి, ఇప్పుడు సెలవుల్లో ఎక్కడికన్నా వెళ్ళాలని నిశ్చయించుకుని 'బెంగుళూరు' బయలుదేరారు. అక్కడ అనంత్ బాబాయ్ ఉన్నారు.

"ట్రెయిను వొచ్చేస్తోంది." గట్టిగా అరిచాడు సదాశివ.

"అలాగా!" హడావుడిగా లేచాడు అనంత్.

ముందుగానే రిజర్వు చేయించుకున్న ప్రకారం తమ బెర్తుల్లో సర్దుక్కూర్చున్నారు. పెద్దగా కూత పెట్టి బయలుదేరింది ట్రెయిన్.

నెమ్మదిగా కర్నూలు పట్టణం దూరమైంది. సదాశివ కిటికీలో నుంచి బయటకు చూస్తూ, ఈలపాట పాడుతున్నాడు. ఇక 'అనంత్' సరేసరి, కంపార్ట్‌మెంటంతా వినపడేలా 'టేప్ రికార్డర్' ఆన్ చేశాడు. అంత దూరం ప్రయాణం చేయటం ఇద్దరికీ అదే మొదటిసారి. అందుకే అంతగా ఆనందించగలుగుతున్నారు.

ఇంతలో ఎదుటి బెర్తుమీద పడుకుని ఉన్న ముసలాయన అప్పుడే నిద్ర లేచి అడిగాడు—"అనంతపూర్ వచ్చిందా?"

"లేదండీ, ఇంకా చాలా సేపవుతుంది." ఒక్కసారే చెప్పా రిద్దరూ.

"నన్ను తప్పక అనంతపూర్‌లో లేపండి."

"అలాగే."

సంభాషణ అంతా హిందీలోనే జరుగుతోంది. ముసలాయన నడుం వాల్చబోతూ ఇలా అన్నాడు—"నాకు నిద్ర లేపితే తిక్కకోపం వస్తుంది. లేపినవాళ్ళను బాగా తిడతాను. అనంతపూర్‌లో [illegible]నా విదంగా చేస్తే, నా సామాను ఫ్లాట్‌ఫారంమీధికి విసిరి, నన్ను కూడా నెట్టేయండి. ఓ.కే?"

సరే నన్నారు మిత్రద్వయం.

సుమారు అయిదు గంటలు ప్రయాణించి అనంతపూర్ చేరింది రైలు. అనంత్, సదాశివలకు తమ కర్తవ్యం గుర్తొచ్చి ఎదుటి బెర్తుమీద పడుకున్న ముసలాయన్ని నిద్ర లేపారు. ఆయన వీళ్ళు ఊహించినట్లే తిట్లు ప్రారంభించాడు. కానీ, ఆయన ఇచ్చిన 'అభయం' గుర్తొచ్చి, ఆయన సామాను ఫ్లాట్‌ఫారంమీదికి విసిరి ఆయన్ను నెట్టిపారేశారు.

ఆయన లబలబలాడుతూ తిరిగి ఎక్కేలోగా ట్రెయిను బయలుదేరింది.

అనంతపూర్ దాటి సుమారు అరగంట అయింది. ఏదో చిన్న స్టేషన్ వచ్చింది. ఆ కలకలానికి నిద్ర లేచాడు ఎదుటే ఉన్న పై బెర్తులోని మరో ముసలాయన.

"అబ్బాయ్! అనంతపూర్ వచ్చిందా?"

"అబ్బే! దాటి చాలా సేపైందండీ."

"మరయితే నన్ను లేపలేదేం?"

అప్పటి కర్థమైంది వాళ్ళకు కింది బెర్తు ఆయన్ను కాదు లేపాల్సింది పై బెర్తు ఆయన్ను అని. ఇక ముసలాయన తిట్లకు అంతు లేకపోయింది. అటేడు, ఇటేడు తరాల్నీ ఏకిపారేస్తున్నాడు.

"ఆయ నంతగా తిడుతుంటే ఊరికే ఉన్నా రెందుకు బాబూ?" ఇంకో పెద్దమనిషి అడిగాడు.

"అనంతపూర్‌లో తిట్టాడు లెండి ఒకాయన—వాటితో పోలిస్తే ఇవెంత?" అన్నారు సదాశివ, అనంత్‌లు ఇద్దరూ.

—రాయపెద్ది వివేకానంద్

అమ్మది ఇవాళ్టి పిచ్చైతే అదుపుచేసే వాణ్ణమ్మా! కానీ, కాదు! చిన్నప్పట్నుంచీ- ఐ మీన్, తన ఆరో ఏటి నుంచీ బయటే వేవో గడ్డి మొక్కలు ఏరుకొచ్చి నన్ను పాతమనేది. నాక్కాస్త చిరాకే ఏనా, తను బాధపడుతుందని వాటిని పాతి నీళ్ళు పోసేవాణ్ణి. ఎప్పుడైనా మూడ్ బాగులేక ఏమైనా అన్నానా గంటలు గంటలు ఏడ్చేది. కాలక్రమేణా, తన ఇష్టాన్ని తన కోసం, నా ఇష్టంగా మార్చుకున్నాను. మీ అమ్మని నేను చెడగొట్టడం కాదమ్మా. కొన్ని దశాబ్దాల కిందటే మీ అమ్మ నన్ను చెడగొట్టింది. ఇప్పుడు నాకూ మీ అమ్మలాగే మొక్కలంటే ఆరో ప్రాణం! ఇక తన ఆరోగ్యం పాడవుతూన్న సంగతి ఇన్నేళ్ళు తనతో జీవితం పంచుకున్న నాకంటే నిన్నెక్కువ కలత పెడుతుందా అమ్మా? నీకు బి.పి. గురించి మాత్రమే తెలును! బట్, షీ ఈజ్ ఎ హార్ట్ పేషెంట్ ఆల్సో! డూ యూ నో దట్? మీ అన్నయ్య పోగానే మొదటిసారి హార్ట్ ఎటాక్ రాగానే, డాక్టర్ నన్ను వారకి పిలిచి హెచ్చరించేడు. ఇప్పుడు చెప్పమ్మా! మీ అమ్మని ఏమనను? అంటే ఓ బాధ, అనకపోతే ఓ బాధ! నేనెంత వర్రీ అవుతున్నానో నీకు..."

ఆయన మాటింకా అర్థోక్తిలో ఉండగానే "నన్ను మన్నించు నాన్నా!" అంటూ ఆయన గుండెలకి అతుక్కుపోయింది నీరజ. నారాయణరావు గారికి నవ్వూ, ఏడుపూ ఒకే క్షణాన వచ్చాయి. ఇంతలో...

మబ్బుల్లేని తుఫానులా, మెరుపులేని ఉరుములా పెద్ద గొంతుతో అరుస్తూ పార్థసారథి ఎక్కణ్ణుంచో వచ్చాడు.

"నా ఆవులను కొడతారా? ఎంత ధైర్యం! మిమ్మల్నీ బస్తీలో ఉండనిస్తానేమో చూడండీ!" అంటూ రంకెలేస్తుంటే, వంటింట్లోంచి కామేశ్వరమ్మగారూ, ముందు గదిలోంచి నారాయణరావుగారూ గేటు దగ్గరి కొచ్చేరు.

"గొడవ చెయ్యక జరిగిందేమిటో చెప్పండి పార్థసారథిగారూ!" శాంతంగా అడిగా రాయన.

"గొడవ చేస్తానా, టాపు లేపేస్తానా? నా ఆవు కాలు విరగొట్టింది మీ ఆవిడ. ఎదురుగానే ఉందిగా! తననే అడగండి! అయినా పవిత్రమైన గోమాత కాలిని నిర్దాక్షిణ్యంగా కర్ర తీసుకొని కొట్టడానికి చేతులెలా వచ్చాయి? ఎంత వయసొచ్చి..." పార్థసారథి ఇంక వాగకుండా అడ్డుకట్టేస్తూ "అనవసరమైనవి మాట్లాడక మీరు దేని కొచ్చేరో, ఏం కావాలో చెప్పండి!" అన్నారు తీవ్ర స్వరంతో నారాయణరావుగారు.

"శే ష్పొద్దున్నే దాన్ని పశువుల ఆస్పత్రికి తీసుకెళ్ళాలి..." ఆయన జేబువంక చూస్తూ పార్థసారథి మాట పూర్తి చెయ్యలేదు. "సరే! ఎంతవుతుంది?" జేబులోకి చెయ్యి పోనిస్తూ అడిగేరు నారాయణరావుగారు. "ఓ పాతికవుతుందిగానీ ఇరవైకి బేరమాడుకొని నా తిప్పలేవో నే పడతాను లెండి!" అన్నాడు పార్థసారథి.

"నా మాటెవరూ విన్పించుకోరేం? అది పొడుస్తుందన్న భయంతో, ఆమడ దూరాన నిలబడి దాన్ని అదిలించానుగానీ, కొట్టలేదు. అదెక్కడో బయట దెబ్బ తగిలించుకొనొస్తే..." పార్థసారథి కామేశ్వరమ్మగారి వైపు తిరిగి ఏదో అనబోతూ ఉంటే- "ష్! ఈ ఇరవై రూపాయలూ తీసుకొని, ముందిక్కణ్ణించీ కదలండీ!" అన్నారు నారాయణరావుగారు గంభీరంగా. డబ్బు తీసుకొని మారు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు పార్థసారథి.

బొమ్మల్లా నిలబడిపోయిన తల్లీకూతుళ్ళలో ముందుగా తేరుకున్నది కామేశ్వరమ్మగారే!

"మీ రెందు కా డబ్బిచ్చారు? నేను దాన్ని..." భార్యని మాట్లాడనీయకుండా "కొట్టలేదన్న సంగతి నీకూ, నాకూ, పైనున్న వాడికే కాదు, పార్థసారథి క్కూడా తెలును! కానీ, సాయంత్రమైంది. చుక్క గొంతులో పడాలి! చేత కాణీ లేదు, ఉండదు! డబ్బెలాగైనా సంపాదించాలిగా, త్రాగుడికి! నువ్వవకాశం ఇచ్చావు. వదులుకుంటాడా?" అని కాస్సేపాగి-"నువ్వు మళ్ళీ మొక్కలు పెడితే వాడికి లాభం! కావాలని గొడ్లని మనింట్లోకి తోలుతాడు. నీకు మొక్కల మోజున్నంత కాలం నేను వాడి గొంతు తడుపుతూ ఉండక తప్పదు. ఎంత కాల మీ కథ సాగిస్తావో నీ ఇష్టం! డబ్బుకు మొహం చూసుకొనే మనిషిని కానని నీకూ తెలును! నిన్నెవరో నానా మాటలనడం, పెద్ద న్యూసెన్స్ చెయ్యడం నేను భరించలేను. నిన్ను మొక్కలు వెయ్యొద్దని చెప్పే ధైర్యం కూడా నాకు లేదు. ఎప్పుడో ఈ భాగోతం భరించలేక విసుగొచ్చి జంధ్యాలు తెంచుకొని బైరాగుల్లో కలిసిపోతాను!" అన్నారు.

ఆవిడ మాట్లాడకుండా కళ్ళు తుడుచుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయారు. ఈసారి ఆయన ఓదార్పులేదు- ఆ ఓపికా ఆయనకు లేదు. అందుకే దీర్ఘంగా ఓ నిట్టూర్పు విడిచారు.

* * *

ఆ తరువాత కామేశ్వరమ్మగారు మళ్ళీ మొక్కల జోలికి పోలేదని చెప్పటం శుద్ధ దండగే అవుతుంది.

* * *

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చింది. కొత్త ఆర్డరూ వచ్చింది. దాని ప్రకారం ముందే రిటైరై పోయారు నారాయణరావుగారుగారు. అయినా అందరిలా బాధపడలేదాయన. "నిరుద్యోగం ప్రబలి పోయింది. ఇంకా ఇంకా ముసలాళ్ళం, మేమే ఉద్యోగాలు పట్టుకు వేలాడుతుంటే-పాపం, యువకులంతా రోడ్లు పట్టుకు తిరగాలా? అన్యాయం కాదూ?" అంటూ సమర్థించారు కూడా!

"కటింగులూ, అప్పులూ, లోన్లూ అన్నీ పోగా ఇరవై రెండువేల రూపాయలొస్తున్నాయి. ఏం చేద్దామంటావమ్మా?" కూతుర్ని సంప్రదించారు.

"అమ్మ బాధ పళ్ళేక పోతున్నాం! ఊరికి కాస్త దూరంగా ఎక్కడైనా ప్లాటు తీసుకో నాన్నా..." ఇంకా నీరజ నోట్లో మాట నోట్లో ఉండగానే "ఛై" అని ఎగిరారు కామేశ్వరమ్మగారు.

"మీ కేమైనా బుర్రుందా? స్థలం కొంటారా-స్థలం? కూతురిని ఆ వచ్చే డబ్బుతో ఓ అయ్య చేతిలో పెట్టి గుండెల మీద కుంపటి దింపుకోండి ముందు! మన కా దేముడే ఉన్నాడు. నెలనెలా వచ్చే పెన్షన్ రాళ్ళతో గుట్టుగా బ్రతకొచ్చు!" అంటూ నీరజ ప్రపోజల్ని తీవ్రంగా వ్యతిరేకించా రావిడ.

"నా మాట వినండి నాన్నా!" అంది నీరజ.

"ఏమైనా లోకభీతీ, ఇంగితమూ ఉంటే నా మాట వినండి!" అన్నారు కామేశ్వరమ్మగారు భర్త ముందరి కాళ్ళకి బంధమేస్తూ.

"మీ ఇద్దరి మాటా వినను! నా మనవడేం చెబితే అదే చేస్తాను" అని నవ్వుతూ అంటూ, "బాబీగా! ఇలా రా!"-అని పిలిచి, దగ్గరకు వచ్చిన మనవడితో "ఏరా! నాకు బోలెడంత డబ్బొచ్చింది. ఆ డబ్బుతో మీ బామ్మకి ప్లాటు కొందామా ఓ మాఘయ్యని తెచ్చుకుందామా?" అని గోముగా అడిగారు.

"రెండూనూ!" అన్నాడు వాడు తలెగరేస్తూ.

"ఆశ బాగానే ఉందిగానీ, రెండింటికీ డబ్బు సరిపోదురా, పిచ్చోడా!" అన్నారు ఆయన హాయిగా నవ్వేస్తూ.

వాడో క్షణం ఆలోచించి "బామ్మ కో పెద్ద పూలతోట కొనీయండి తాతగారూ!" అంటూ వీధిలోకి తుర్రుమన్నాడు.

"మీ అందరి కన్నా నా బంగారు కొండకే నేనంటే ఎక్కువ ప్రేమ! చూశారుగా!" అన్నారు కామేశ్వరమ్మగారు ఆనందంగా. కొన్ని క్షణాలు ఆనందంగా దొర్లిపోయాయి వాళ్ళ మధ్య. మౌనాన్ని ఛేదిస్తూ కామేశ్వరమ్మగారే "ఎందుకు చెవుతున్నానో కాస్త వినండి! పిల్ల పెళ్ళి చేయకుండా జాగాలూగట్రా కొంటే నలుగురూ మన మొహాన ఊస్తారు. పైగా, అది చూడ్డానిక్కూడా బాగుండదు..." అని ఇంకా ఏదో



అనబోతూంటే "ఇంకేం నువ్వు చెప్పనక్కర్లేదు! నీ మాట కానిస్తాలే!" అన్నా రాయన.

భర్త రాజీపడ్డట్లు నాటకమాడేరని తెలియని ఆవిడ అమాయకంగా ఆయన మాటలను నమ్మేశారు. అంతటితో ఆగక అత్యుత్సాహంగా కూతురికి సంబంధాలు ఎడాపెడా వెతికేయడం ప్రారంభించేశారు. కానీ...

తండ్రికూతుళ్ళ ప్లాన్ వేరు. తండ్రి వీధిలోకి వెళుతుంటే "నాన్నగారూ! నేను చెప్పిందే చేస్తున్నారుగా!" అంది నీరజ. ఏదైనా తండ్రితో చెప్పి చేయించుకొనేటప్పుడు "నాన్నగారూ!"-అనడం చిన్నప్పటి నుంచీ నీరజకు బాగా అలవాటు. ఆ సంగతి గుర్తొచ్చి నవ్వుతూ ఔనన్నట్లు తల వంకించారు.


* * *

సుందరరావు ఇంట్లో... "ఔను! నారాయణరావుగారూ! మీ కెందు కింత భయం? ఇందులో శంకించవలసిందేమీ లేదు, సంకోచించవలసింది అంతకన్నా లేదు! పైగా నేను కూడా కొన్నాను కద అక్కడే! జలీల్ పాషా చాలా నమ్మకస్థుడు కూడా! నమ్మి చెడిన వారూ లేరు, నమ్మకపోతే పోతారు అన్న మాట వినలేదా? సాయంత్రం జలీల్‌తో అక్కడికి వెళ్ళి సెట్ చూసి వద్దాం. నా మాట కాదనకండి!" అన్నాడు సుందరరావు. కాదనలేక పోయారు, సహజంగా మొహమాటస్థులైన నారాయణరావుగారు.

ఆ సాయంత్రం "బాగ్-ఏ-జన్నత్" దగ్గర జలీల్ అమ్మబోయే స్థలాన్ని చూశారు నారాయణరావుగారు, సుందరరావులు.

"మాదీ చిచ్చా జాబ్ చూసి పెట్టిండు నా కోసం. నాకీ రమ్మని లెటర్రాసిండు. ఇదీ బూమీ మీకీ హమ్మేసి, ఆ డబ్బుతో నాను అరబ్ వెళ్ళిపోవాల. టైము తక్వా ఉండడం సేతా, జల్దీ జల్దీ ఎళ్ళిపోవాల్సి ఉండడం సేతా, ఇష్టము లేకీపోయినా బంగారం లాంటి ప్లాటుని, మీకీ తక్వా రేటుకి అమ్మీయక తప్పం లేదు" అంటూ జలీల్ తెగ వగర్చాడు! ఎంతో నష్టపోతూన్నట్లు పోజులు కొట్టేడు.

ఎలాగైతేనేం, వ్యవహారం సెటిలయింది. ఇరవైవేలకి కాళ్ళొచ్చాయి. కాగితాలు రా సేనుకున్నారు. సంతకాలైపోయాయి.




రిజిస్ట్రేషన్లై పోయింది. "కత్తి పోయీ, ముల్లూ వచ్చే ఢాం! ఢాం! ఢాం!"-అన్నట్లు కొత్త నోట్ల కట్టలు పోయి, నాలిగ్గీసుకోడానికైనా పనికిరాని కాగితాలు నారాయణరావుగారి చేతికొచ్చాయి. రాతకోతలన్నీ అయిపోయాక, సొమ్ము చేతులు మారిపోయాక అప్పుడు ఆలస్యంగా...

తను కొన్న స్థలం తాలూకు అసలు ఓనరు అమీర్ అనే వ్యక్తనీ, అతను అంతకు చాలా రోజుల క్రితమే రహనుమాఏ-దక్కన్ లో, స్వచ్ఛమైన ఉర్దూలో-తన స్థలాన్ని ఎవరో జలీల్ అనే వ్యక్తి అమ్మబోతూన్నట్లు తెలిసిందనీ, దాని సొంతదారుణ్ణి తాననీ, కొన్నవారి నష్టానికి వారే బాధ్యులనీ హెచ్చరించాడట-అని తెలిసింది. పాపం! ఆ పేరుగల పేపరే ఒకటున్నట్లు నారాయణరావుగారికి తెలియదు. తెలిసినా లాభం లేదు కూడా! ఆయనకు 'అలీ, బే, సే' కూడా ఉర్దూలో రావు.

అప్పుడాయన సుందరరావు తెగ ఊదరగొట్టడం వల్ల ఊబిలో పడ్డాననీ, తనది కాని భూమిని అతి సులువుగా అమ్మేసిన జలీల్ నిజంగా జలీలేననీ, బాగ్-ఏ-జన్నత్ కాక అరిచేతిలో "జన్నత్" చూపించి తనను ఫూల్‌ని చేశాడని గ్రహించేరు. కానీ, లాభం??? అప్పటికే...!

ఈజీ మనీ జేబులో వేసుకున్న సార్థక నామధేయుడు జలీల్ భాగ్యనగరానికి గుడ్‌బై కొట్టేసి ఏ అబూధబీకో, దుబాయ్‌కో చెక్కేశాడు. ఇప్పుడు... ఇప్పుడు... నారాయణరావుగారికి అసలు కష్టాలు మొదలయ్యాయి.

తిండీ తిప్పలు లేక లాయర్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరిగి చిక్కి శల్యమైపోయారు. ఆఖరికి కోర్టు ఓ శుభ ముహూర్తాన ఇలా తీర్పు ఇచ్చింది—

నారాయణరావు, జలీల్‌ల మధ్య జరిగినది-ఇల్లీగల్ ట్రాన్సాక్షన్ గనుకా, అమీర్ వేసిన అడ్వర్టైజ్‌మెంటు చూడకుండా కొనడం వల్లా నారాయణరావు జరిగిన నష్టానికి బాధ్యత వహించక తప్పదనీ, అమీర్‌కి ఎటువంటి పూచీలేదనీ, నారాయణరావుకి జరిగిన అన్యాయానికి కోర్టువారెంతో విచారిస్తున్నారనీ, జలీల్ వంటి వాళ్ళింకా దేశంలో ఎంతో మందున్నారనీ, వారెక్కడున్నా వెతికి మరీ పట్టుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీదుంది గనుక తమ అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి, శక్తి సామర్థ్యాలతో అటువంటి మోసగాళ్ళను అదుపులోకి తీసుకోవలసిందిగా ఆదేశిస్తున్నామనీ... ఇంకా ఇలాంటివే ఏవో చాలా చాలా వాటితో బోలెడన్ని పేజీల తీర్పది! పాపం! జడ్జి చాలా ఓపిగ్గా చదివేరు, హనుమంతుడి తోకంత పొడవు ఉన్న ఆ జడ్జిమెంటుని!

నెత్తిన చలి పిడుగు పడ్డట్లయింది నారాయణరావుగారికి. కొడుకును కాటికి అప్పజెప్పేసి వచ్చినప్పట్లా భారంగా అడుగులో అడుగేసుకుంటూ ఇంటిదారి పట్టారు.

* * *

ఏ మొహం పెట్టుకు ఇంటికి వెళ్ళాలో నారాయణరావుగారికి తెలియటం లేదు. నిప్పులు చెరిగే ఎండ, నీరసం, అడుగెయ్యనని మొరాయించే మనసు-ఇక నడవలేక ఓ ఇంటి అరుగుమీద కాస్త నీడగా ఉంటే కూలబడి పోయా రాయన. ఎన్నో విషయాలు కళ్ళముందు దృశ్యరూపాన సాక్షాత్కరించసాగాయి- కొన్నాళ్ళ కిందట...

"నాన్నగారూ! నేను ఎమ్.ఎ.లో జాయినవుతాను. ఇప్పుడే పెళ్ళి చేసుకోను. అమ్మ కోరిక తీర్చడం మన బాధ్యత! పెంచి పెద్ద చేసిన చెట్టంత కొడుకుని పోగొట్టుకున్న దుఃఖం మరవగలుగుతుంది, శరీరానికి కాస్త ఈ వృద్ధాప్యంలో ఎక్సర్‌సైజ్ కావడంతో బి.పి. కూడా తగ్గుతుంది! ముఖ్యంగా చెట్లు చిగిర్చినా, మొగ్గ తొడిగినా, పిందె వేసినా అమ్మ కళ్ళల్లో ఎంతో స్పష్టంగా ఏదో సాధించిన సంతృప్తి, మరేదో పొందిన ఆనందపు కాంతులు కనిపిస్తాయి. నా పెళ్ళి కన్నా అవే ముఖ్యం! అమ్మ సంతోషమే మనందరికీ కావలసింది!" అంది, తండ్రిని ఒప్పించడానికి శతథా ప్రయత్నిస్తూ. "సరే"-అనక తప్పలే దాయనకు.

కూతురి మాటలు గుర్తొచ్చి బాధగా నవ్వుకున్నారు నారాయణరావుగారు. దృశ్యం మారింది.

"కాముడూ! మా పెదనాన్న కొడుకు వరాహం నీకు తెలుసుగా! వాడీ ఊళ్ళోనే జాగా కొన్నాట్ట, మననోసారి చూసి రమ్మనమని రాశాడు. వెళ్ళి చూసొద్దామా ఇవాళ?"—అన్నారు.

"ఎవరో కొన్న జాగా నేనెందుకు చూడ్డం? ఒకరు కొన్నది మనదౌతుందా?" అన్నా రావిడ నిర్లిప్తంగా. తండ్రీ కూతుళ్ళు నవ్వాపుకోడానికి ముక్కూ, మూతీ సులువుకొని అవస్థ పడ్డారు.

"మన రోజులు బాగుంటే రేపు మనం వాడి జాగా ప్రక్కనే కొనుక్కోవచ్చునేమో? ఎవరు చూడొచ్చారు? అయినా, ఇంకొకళ్ళ జాగా అయినా చూడడంలో తప్పుగానీ, నష్టం గానీ లేవుగా? అదీగాక, ఇప్పుడు మనం గాని వెళ్ళకపోతే" వాళ్ళు జాగా కొనుక్కున్నారని ఏడుపనుకుంటారు. నిన్ను కష్టపెట్టకుండా ఆటోమీదే తీసుకెళతాలే! భయపడకు?" అంటూ ఏవేవో మాయమాటలు చెప్పి, రానంటూన్న ఆవిణ్ణి పట్టుపట్టి మరీ తీసుకెళ్ళారు.

అంత పెద్ద స్థలాన్ని చూసి ఆవిడెంతో మురిసిపోతూ "ఇంత స్థలముంటే ఎంచక్కా బోలెడంత సాగుబడి చేసుకోవచ్చు. ఓహ్! ఎంత ఫలసాయమొస్తుందో! నేనైతే సాగుచేసి, పెట్టిన సొమ్ములో సగం లాభం చూపించేదాన్ని!" అంటూ మరుక్షణం ఒంటిమీదికి తెలివి తెచ్చుకొని "దేనికైనా ప్రాప్తం ఉండాలి!" అంటూ నిట్టూర్చారు.

"నా పిచ్చి గాని, ఈ కాలంలో మొక్కామోడూ ఎవరు పెట్టుకుంటున్నారు? అంత ఓపికా, తీరికా ఎవరికున్నాయి? ఇరుకిరుగ్గా తొంభై గదులు కట్టి, ఓ గదిలో తాముంటూ, మిగతావి అమ్మేసుకుంటున్నారు" అంటూ తెగ బాధపడిపోయేరు.

"పోనీ, మా వరాహానికి తొంభై గదులు కట్టుకోకుండా, మొక్కా మోడూ పెట్టుకో అని ఇప్పుడే వెళ్ళి, చెప్పేసొద్దామా?" అన్నారు నవ్వుతూ, పరిహాసంగా నారాయణరావుగారు. ఆవిడకి బోలెడంత కోపమొచ్చేసి, కాస్సేపటిదాకా మాట్లాడ్డం మానేశారు.

అలా ఆవిణ్ణి వెర్రిదాన్ని చేసి, ఆట పట్టించి కూతురూ, తండ్రీ తెగ నవ్వుకున్నారు.

ఆ నాటి సంఘటన గుర్తురాగా "పాపం!

